

రంజాన్ వేళలు

ఇఫ్తార్ : బుధవారం సా : 6.35 గం.
సహర్ : గురువారం ఉ : 4.51 గం.



ఆత్మ ఘోష!

మూలనపడిన వ్యవసాయ సాంకేతిక పథకం

- మూడేళ్లుగా నిధులు రాక నీరసం
- రైతులకు శిక్షణ, అవగాహన కార్యక్రమాలకు బ్రేక్
- ఇతర విధుల్లోకి ఆత్మసిబ్బంది..
- నీరుగారుతున్న పథకం లక్ష్యం

హనుమకొండ, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): రైతులకు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) నిధులు లేక నీరసించిపోతోంది. ఎలాంటి కార్యక్రమాలు లేక నామావశిష్టంగా మారిపోయింది. పట్టించుకునేవారు లేక ఘోషిస్తోంది. ఆత్మ ఆధ్వర్యంలో రైతులను చైతన్యవంతం చేసేందుకు సదస్సులు, ప్రదర్శనలు ఏర్పాటు చేయాల్సి ఉన్నా, ఆ దిశగా ఎలాంటి కృషి జరగడం లేదు. యంత్రాలు కొనుగోలు చేసినప్పటికీ వాటిపై అవగాహన కల్పించేవారే లేరు. వరి, పత్తి, కందులు, పెసర, శనగ తదితర పంటలతో పాటు మామిడి, జామ, దానిమ్మ తోటలను పెంచుతున్నవారికి సూచనలు, సలహాలు ఇవ్వడానికి ఆత్మసంస్థను ఏర్పాటు చేశారు. కానీ ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో ఆత్మ ఏర్పాటు లక్ష్యం నీరుగారిపోతోంది.

శిక్షణే లక్ష్యం

వరంగల్, హనుమకొండ, జనగామ, మహబూబాబాద్, ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో జిల్లా వ్యవసాయ శాఖకు అనుబంధంగా ఆత్మ ఏర్పాటు చేశారు. ఒక విధంగా వ్యవసాయ శాఖలో ఆత్మ అంతర్భాగం. వ్యవసాయ శాఖ సిబ్బంది పంటల సాగు, విస్తీర్ణం, సస్య రక్షణ చర్యలు, పంటల సర్వే, పంట మార్పిడీపై అవగాహన కల్పించడం తదితర కార్యక్రమాలను పర్యవేక్షిస్తే.. ఆత్మ వ్యవసాయరంగంలో చోటు చేసుకుంటున్న ఆధునిక మార్పులను రైతులకు ఎప్పటికప్పుడు తెలియచెప్పడం ఆత్మ పని. 2006లో ప్రారంభమైన ఈ పథకం కింద కలెక్టర్ ఛైర్మన్‌గా, జిల్లా వ్యవసాయాధికారి కన్వీనర్‌గా ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేశారు. డివిజన్‌స్థాయిలో ఈ కమిటీలు ఉండేవి. అధికారులు వ్యవసాయ క్షేత్రాలకు వెళ్లి రైతులకు సాగుపై అవగాహన కల్పించేవారు. పశు సంవర్ధక శాఖ, ఉద్యాన, మత్స్యశాఖల్లో సాంకేతికంగా వచ్చే అనేక మార్పులకు సంబంధించిన అంశాలు అధికారులు వివరించేవారు. ప్రస్తుతం ఇవేం జరగడం లేదు. ఇప్పుడు కమిటీలు కూడా ఏమీ లేవు. దీనికి ఇది వరకు ఛైర్మన్ కూడా ఉండేవారు. ఇప్పుడు ఎవరూ లేరు. దీంతో ఈ పథకం ఉందన్న విషయం చాలా మంది రైతులకు తెలియని పరిస్థితి. కార్యాలయం ఎక్కడ ఉంది? దానిలో ఎంత మంది పని చేస్తారు? వారి ద్వారా రైతులకు ఎలాంటి ప్రయోజనం కలుగుతుంది? అనే అంశాలపై చాలా మంది రైతులకు ఇప్పటివరకు అవగాహన లేదు. మూడేళ్ల కిందట ఆత్మ చురుకుగానే పని చేసేంది. ఆ తర్వాత దాని కార్యక్రమాలు అటకెక్కాయి. జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయంలోనే ఒక మూల ఆత్మ పడి ఉంటోంది. ఇది వరకు బోర్డులైన ఉండేవి. ఇప్పుడు అవి కూడా లేవు.

ఊసేలేని కార్యక్రమాలు..

వ్యవసాయ, ఉద్యాన, మత్స్య పశుసంవర్ధక, పట్టు పరిశ్రమలు, మార్కెటింగ్ శాఖల భాగస్వామ్యంలో రైతులకు శిక్షణ, అంతర్ జిల్లా, అంతర్రాష్ట్రాలకు విజ్ఞాన యాత్రలు నిర్వహించాలి. వ్యవసాయ ప్రదర్శనలు, సాగు విస్తరణ కార్యక్రమాలు, పొలం బడులు, ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థ నిర్వహించే వ్యవసాయ, అనుబంధరంగాల కార్యక్రమాలపై అవగాహన కల్పించాలి. వ్యవసాయ పరిశోధనా స్థానం, వ్యవసాయ విశ్వవిద్యాలయాల సహకారంతో ఆధునిక సాంకేతికతను రైతులకు అందించాలి. అవసరానికి అనుగుణంగా కొత్త విధానాలను విస్తరించడం, క్షేత్ర దినోత్సవాలను, కిసాన్ గోష్ఠి, రైతు-శాస్త్రవేత్తల గోష్ఠి లాంటి కార్యక్రమాలను నిర్వహించాలి. కానీ ఇవేమీ జరగడం లేదు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 9.30 లక్షల ఎకరాల్లో వరి, పత్తి, మొక్క జొన్న, మిర్చితోపాటు మరో లక్ష ఎకరాల్లో పండ్లతోటలు, కూరగాయల తోటలు సాగవుతున్నాయి. ప్రధానంగా వరి, పత్తి, మొక్కజొన్న, మిర్చి పండుతున్నాయి. ఈ పంటల సాగులో ఇటీవల అనేక మెరుగైన పద్ధతులు వచ్చినా వాటి గురించి తెలియక రైతులు పాత పద్ధతులనే అనుసరిస్తున్నారు.



సిబ్బంది ఉన్నా.. పని లేక..

ఆత్మకు జిల్లా వ్యవసాయాధికారే ప్రాజెక్టు డైరెక్టర్ (పీడీ)గా వ్యవహరిస్తారు. డిప్యూటీ ప్రాజెక్టు ఆఫీసర్ (డీపీడీ)తో పాటు ఒక ప్రోగ్రామ్ ఆపరేటర్, ఒక సీనియర్ అసిస్టెంట్, అగ్రికల్చర్ టెక్నాలజీ మేనేజర్ (ఏటీఎం), బ్లాక్ టెక్నాలజీ మేనేజర్ (బీటీఎం) ఆత్మ సంస్థలో ఉంటారు. వీరిలో ఏటీఎం, బీటీఎంలు కాంట్రాక్టు ఉద్యోగులు కాగా మిగతా వారు రెగ్యులర్ సిబ్బంది. వీరు వ్యవసాయంలో చోటుచేసుకున్న ఆధునిక పద్ధతుల పట్ల రైతులకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పించేందుకు వివిధ కార్యక్రమాలను రూపొందించి అమలు చేయాల్సి ఉంటుంది. కానీ మూడేళ్లుగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో రైతుల కోసం ఎలాంటి కార్యక్రమాలను నిర్వహించడం లేదు. టూర్ ప్రోగాంలు లేవు. క్షేత్ర సందర్శనలు అసలే లేవు. పొలం బాటలు ఏ మాత్రం కానరాడం లేదు. శాస్త్రవేత్తలతో రైతులకు ఇష్టాగోష్ఠి ఊసే లేదు.

మూడేళ్ల నుంచి నిధులు లేవు

రైతులు, వారి సంక్షేమం అంటూ ఊదరగొట్టిన గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆత్మను ఏ మాత్రం పట్టించుకోలేదు. మూడేళ్లుగా ఆత్మ పథకం కోసం ఒక్క పైసా ఇవ్వలేదు. గతంలో ఏటా రూ.5లక్షల వరకు నిధులు ఇచ్చేది. ఇతరత్రా వ్యవసాయ కార్యక్రమాలకు కూడా ప్రభుత్వం నుంచి నిధులందేవి. ఆ లెక్కన ఉమ్మడి జిల్లాకు రూ.30లక్షల వరకు వచ్చేవి. 2020 నుంచి నిధులు ఇవ్వడం నిలిపివేసింది. దీనితో నిధుల లేక ఆత్మ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించడం ఆగిపోయింది. మూడేళ్లలో ఒకే ఒక్క రైతు టూర్ ప్రోగ్రామ్‌ను నిర్వహించారు. అయిల్‌పామ్ సాగుపై అవగాహన కల్పించేందుకు 50 మంది రైతులతో క్షేత్రసందర్శన నిర్వహించారు. అది కూడా వ్యవసాయశాఖ నిధులతోనే. ఆ తర్వాత రైతు అవగాహన కార్యక్రమాల ఊసే లేదు. ఆ మధ్య వ్యవసాయరంగంలో ఆధునిక పద్ధతులపై శిక్షణ కోసం ఆ మధ్య వ్యవసాయాధికారులతో బ్రెజిల్ పర్యటన నిర్వహించారు. అది కూడా వ్యవసాయశాఖ నిధులతో నిధుల లేక, చేసేందుకు పని లేకపోవడంతో కూడా ఇటీవల వ్యవసాయ శాఖలోకి ఏఈవోలుగా పంపించారు.

మార్మోగిన గోవిందనామం

కోటంచలో వైభవంగా బ్రహ్మోత్సవాలు

భారీగా తరలివచ్చిన భక్తులు



గజవాహనంపై స్వామి వారి శోభాయాత్ర

రేగొండ, మార్చి 26: మండలంలోని కోటంచ లక్ష్మీనరసింహస్వామి జాతరలో గోవింద నామం మార్మోగింది. మంగళవారం స్వామి వారికి డోలోత్సవం నిర్వహించి గజవాహనం పై ఊరేగించారు. ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా భక్తులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. దీంతో భక్తులతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసిపోయింది. ట్రాక్టర్లు, ఎడ్ల బండ్లు, ఇతర వాహనాలపై తర లివచ్చారు. ఇష్ట దైవానికి కోరమీసాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఏనుగు వాహనం, మేక బండతో ఊరేగింపుగా బంధుమిత్రులతో వచ్చి వన భోజనాలు చేసుకున్నారు. స్వామి వారికి తలనీలాలు సమర్పించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీసులు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఎస్ఎస్ఆర్ సంపత్‌రావు భక్తులకు మజ్జిగ పాకెట్లు పంపిణీ చేశారు. జాతరలో ఆలయ ఛైర్మన్ ముల్కనూరి భిక్షపతి, అధికారులు, డైరెక్టర్లు పాల్గొన్నారు.



దర్శనం కోసం బారులుదీరిన భక్తులు

కాళేశ్వరాలయ హుండీల లెక్కింపు

మహదేవపూర్, మార్చి 26: మండలంలోని శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయ హుండీలను మంగళవారం లెక్కించారు. 76 రోజుల్లో ఆలయానికి రూ. 22,78,554 ఆదాయం సమకూరిందని ఈవో మహేశ్ తెలిపారు. హుండీల లెక్కింపునకు పర్యవేక్షకుడిగా సాయిబాబా వ్యవహరించారు. సూపరింటెండెంట్ బుర్రి శ్రీనివాస్, యూబీఐ మేనేజర్ ప్రసాద్, ఆలయ సిబ్బంది, కామారెడ్డికి చెందిన రాజరాజేశ్వరి సేవాసమితి సభ్యులు, రాగినేడుకు చెందిన ముక్తీశ్వర సేవా సమితి సభ్యులు, హైదరాబాద్‌కు చెందిన భ్రమరాంబిక సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.



హుండీలను లెక్కిస్తున్న సిబ్బంది

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి



ఘటనా స్థలిలో రఘు మృతదేహం

ములుగు, మార్చి 26: రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి చెందిన సంఘటన ములుగు పోలీస్‌స్టేషన్ పరిధి జవహర్‌నగర్ సమీపంలో జాతీయ రహదారిపై సోమవారం రాత్రి చోటు చేసుకుంది.ఎస్సై వెంకటేశ్వర్ తెలిపిన వివరాల ప్రకారం.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు మండలం నారాయణపురం గ్రామానికి చెందిన పొడెం రఘు(30) పెయిం టర్‌గా పనిచేసున్నాడు. తన మిత్రులతో కలిసి పదిరోజుల క్రితం ములు గుకు పెయింటింగ్ పని నిమిత్తం వచ్చాడు. సోమవారం రాత్రి ద్విచక్ర వాహనంపై స్వగ్రామానికి బయల్దేరగా గుర్తుతెలియని వాహనం ఢీకొనడం తో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి భార్య కవిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఆరుగురికి గాయాలు



తీవ్రంగా గాయపడ్డ సంజయ్, సమ్మయ్య

కాటారం, మార్చి 26: మండల కేంద్రంలో 353 (సీ) జాతీయ రహదారిపై మంగళవారం రాత్రి ఒకదాని తర్వాత ఒకటి జరిగిన రెండు రోడ్డు ప్రమాదాల్లో ఆరుగురు గాయపడ్డారు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. నస్తూరుపల్లి గ్రామానికి చెందిన కాయిత సంజయ్, గుర్సింగ సంపత్ మరో యువకుడితో కలిసి బైక్‌పై పని నిమిత్తం మండల కేంద్రానికి వచ్చి తిరిగి ఇంటికి వెళ్తున్నారు. అదే సమయంలో మహదేపూర్ మండలం సూరారం గ్రామానికి చెందిన రాజబాపుతోపాటు మరో యువకుడు బైక్‌పై కాటారం మండల కేంద్రానికి వస్తున్నారు. కాటారం-మహదేవపూర్ రోడ్డుపై ఉన్న ఎంఆర్ఎఫ్ షోరూం సమీపంలో రెండు బైకులు ఎదురెదురుగా ఢీకోవడంతో నలుగురు గాయపడ్డారు. స్థానికులు క్షతగాత్రులను 108అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలించారు. అదే సమయంలో కాటారం జీపీ పరిధిలోని ఎర్రగుంటపల్లికి చెందిన గోనె ఉమేష్‌చంద్ర, తాత గోనె సమ్మయ్యను బైక్‌పై ఎక్కించుకుని అటువైపు వచ్చాడు. ఈ ఘటన స్థలిని చూసుకుంటూ ఉమేష్ బైక్ నడుపుకుంటూ వెళ్తుండగా అది అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొంది. దీంతో వెనకాల ఉన్న సమ్మయ్య ఎగిరిపడి డివైడర్‌కు తల తాకడంతో తీవ్రంగా గాయపడ్డాడు. ఉమేష్‌కు కూడా గాయాలయ్యాయి. సమ్మయ్య పరిస్థితి విషమంగా ఉండటంతో కుటుంబ సభ్యుల వరంగల్ ఆస్పత్రికి తరలించారు.

పురుగుల మందు తాగి ఆత్మహత్య



మణి కుమార్ (ఫైల్)

ఏటూరునాగారం రూరల్, మార్చి 26: పురుగుల మందు తాగి యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల కేంద్రంలో మంగళవారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం... మండల కేంద్రంలోని ఐదో వార్డుకు చెందిన కుమ్మరి మణి కుమార్(22) ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. మూడేళ్ల క్రితం ఇదే గ్రామానికి చెందిన కొండాయి సంధ్యను వివాహం చేసుకున్నాడు. కొన్ని రోజులుగా భార్యా భర్తల మధ్య మనస్పర్థలు చోటుచేసుకున్నాయి. ఈ క్రమంలో ఈ నెల 23న భార్య తల్లిగారింటికి వెళ్లింది. ఈ క్రమంలో మద్యం సేవించిన మణి కుమార్ ఆ మత్తులోనే పురుగుల మందు తాగాడు. స్థానికులు అతడిని మండల కేంద్రంలోని సామాజిక ఆస్పత్రికి తరలించారు. అనంతరం వరంగల్‌లోని ఎంజీఎం ఆస్పత్రిలో చేరిన మణి కుమార్ చికిత్స పొందుతూ మృతి చెందాడు.

మహిళలను కోటీశ్వరులు చేస్తాం..

- పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించాలి..
- రాహుల్‌ను ప్రధానిని చేసేందుకు కార్యకర్తలు కృషి చేయాలి
- పదేళ్లలో రాష్ట్రాన్ని లూటీ చేసిన బీఆర్ఎస్
- రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క



కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సీతక్క

గోవిందరావుపేట, మార్చి 26: మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. వడ్డీలేని రుణాలతోపాటు ప్రతి ఆడబిడ్డకూ రూ.10లక్షల జీవిత బీమా సౌకర్యం కల్పిస్తామన్నారు. మండల కేంద్రంలో మంత్రి సీతక్క మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ అధ్యక్షతన కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం జరిగింది. సీతక్కతోపాటు కాంగ్రెస్ మహబూబాబాద్ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాంనాయక్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సీతక్క మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని బీజేపీ అండతో పదేళ్లుగా బీఆర్ఎస్ దోపిడీ చేసిందని ఆరోపించారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో ఈరెండు పార్టీలకు ప్రజలకు గుణపాఠం చెప్పాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారం చేపట్టిన వంద రోజుల్లోనే ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారెంటీల పథకాలను ఆచరణలో పెట్టామని తెలిపారు. 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్, మహిళలకు రూ.500కే గ్యాస్ సిలిండర్, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రూ.10లక్షలకు రాజీవ్ ఆరోగ్యశ్రీ పెంపు, ఇందిరమ్మ ఇళ్లు తదితర పథకాలను అమలులోకి తెచ్చామన్నారు. పేదలు, రైతులకు ఇచ్చిన హామీలన్నింటినీ మోదీ ప్రభుత్వం విస్మరించిందని విమర్శించారు. మద్దతు ధర కోసం రైతులు ఢిల్లీ సరిహద్దుల్లో నిరసన తెలిపితే వారి పై తుపాకులు ప్రయోగించారని ధ్వజమెత్తారు. 2022 వరకు దేశంలో ఉన్న ప్రతి పేద కుటుంబానికీ ఇల్లు నిర్మించి ఇస్తామని చెప్పిన బీజేపీ మాటతప్పిందని దుయ్యబట్టారు. తెలంగాణ మాదిరిగానే కేంద్రంలో కూడా ప్రజలు ప్రభుత్వ మార్పును కోరుకుంటున్నారని, రాబోయేది కాంగ్రెస్ సర్కారేనని ధీమా వ్యక్తం చేస్తున్నారు. రాహుల్‌గాంధీని ప్రధానిని చేసేందుకు కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. మహబూబాబాద్ పార్లమెంటు స్థానాన్ని కాంగ్రెస్ భారీ మెజారిటీతో కైవసం చేసుకోవాలన్నారు. ఇటీవల కొందరు తనపై సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని, ప్రజల అండ ఉన్నంత వరకు తనను ఎవరూ ఏమీ చేయలేరని అన్నారు. బలరాంనాయక్ మాట్లాడుతూ గతంలో కేంద్ర మంత్రిగా పనిచేసిన తాను ములుగు ప్రాంతాన్ని అభివృద్ధి చేశానన్నారు. విద్యాసంస్థలు, ఆస్పత్రులు, రోడ్లు, వంతెనల నిర్మాణం చేసినట్లు చెప్పారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, యూత్‌కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బానోతు రవిచందర్, కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్‌గౌడ్, నాయకులు మల్లాడి రాంరెడ్డి, పన్నాల ఎల్లారెడ్డి, బైరెడ్డి భగవాన్‌రెడ్డి, రేగా కల్యాణి తదితరులు పాల్గొన్నారు.

మొదటి విడత ర్యాండమైజేషన్ పూర్తి



మాట్లాడుతున్న కలెక్టర్ భవేష్ మిశ్రా

భూపాలపల్లి కలెక్టరేట్, మార్చి 26: వరంగల్ పార్లమెంట్ ఎన్నికల నిర్వహ ణలో భాగంగా మొదటి విడత పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ పూర్తి చేసినట్లు కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు. కలెక్టరేట్‌లో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ భూపాలపల్లి అసెంబ్లీ సెగ్మెంట్‌లో 275, మంథని 130, ములుగు ఐదు పోలింగ్ కేంద్రాలకు సిబ్బందిని ర్యాండమైజేషన్ చేసినట్లు తెలిపారు. భూపాలపల్లి రెవెన్యూ డివిజన్ పరిధిలోని మొత్తం 410 పోలింగ్ కేంద్రాలకు ప్రిసైడింగ్, సహాయక ప్రిసైడింగ్, ఓపీవోలను కేటాయింపునకు సంబంధించిన మొదటి ర్యాండమైజేషన్ పూర్తి చేసినట్లు తెలిపారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు 20శాతం సిబ్బందిని అదనంగా కేటాయింపు చేస్తామన్నారు. భూపాలపల్లి జిల్లాలో మొత్తం 490 ప్రిసైడింగ్, 624 మంది సహాయక ప్రిసైడింగ్ అధికారులు, 1,064 మంది ఓపీవోలను కేటాయించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, సీపీవో శామ్యూల్, మత్స్యశాఖ అధికారి అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

దోపిడీ ఏజెన్సీగా బీజేపీ

- మళ్లీ అధికారంలోకి వస్తే సామాన్యుల బతుకులు ఆగమే..
- బడా పెట్టుబడిదారులకు దేశసంపద ధారాదత్తం
- ఏఐసీసీ అధికార ప్రతినిధి సుజాత పాల్



సమావేశంలో మాట్లాడుతున్న ఏఐసీసీ అధికార ప్రతినిధి సుజాత పాల్

భూపాలపల్లిటౌన్, మార్చి 26: కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం లైసెన్స్‌డ్ రాబరి (దోపిడీ) ఏజెన్సీగా మారిందని ఏఐసీసీ అధికార ప్రతినిధి సుజాత పాల్ ఆరోపించారు. ఆ పార్టీకి మళ్లీ అధికారం ఇస్తే సామాన్యుల బతుకులు మరింత ఆగమవుతాయని వ్యాఖ్యానించారు. భూపాలపల్లిలో ఆమె మంగళవారం పర్యటించారు. కాంగ్రెస్ కార్యాలయంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఎలక్టోరల్ బాండ్స్ పేరుతో క్విడ్ ప్రోకో వ్యవస్థను బీజేపీ ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని దుయ్యబట్టారు. బడా పెట్టుబడిదారులకు దేశసంపదను ధారదత్తం చేయడమే కేంద్ర ప్రభుత్వ విధానమని విమర్శించారు. ఒక సిట్టింగ్ సీఎంను అరెస్టు చేయించిన ఘనత మోదీ ప్రభుత్వానిదేనని ధ్వజమెత్తారు. అవినీతిని నిర్మూలించడమే లక్ష్యంగా అధికారం చేపట్టిన కేజ్రీవాల్‌ను అరెస్టు చేయించడం అప్రజాస్వామికమని అన్నారు. కాంగ్రెస్ అకౌంట్లను బీజేపీ ప్రభుత్వం సీజ్ చేయించిందని, ఇది దుర్మార్గ చర్య అని విమర్శించారు.

వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి, ఏఐసీసీ కోఆర్డినేటర్ కత్తి వెంకటస్వామి మాట్లాడుతూ తెలంగాణలో నియంత పాలనకు ప్రజలు చరమగీతం పాడారని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే గత ప్రభుత్వం వేసిన గడీలను తొలగించి ఇది ప్రజల ప్రభుత్వమని నిరూపించుకుందన్నారు. చిన్న మోదీని దెబ్బకొట్టామని, ఇప్పుడు పెద్ద మోదీ వంతు వచ్చిందని వ్యాఖ్యానించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎంపీలను గెలిపించాలని కోరారు.

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీల్లో ఐదు ఇప్పటికే అమలు చేశామని, మహిళలకు నెలకు రూ.2,500 ఇచ్చే పథకం కూడా త్వరలోనే ప్రారంభమవుతుందని తెలిపారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. తమను నమ్ముకున్న ప్రజలను, కార్యకర్తలకు అండగా ఉంటామన్నారు. అవినీతి అధికారులు, ప్రజాప్రతినిదులు ఎవరైనా సరే వదిలేది లేదని అన్నారు. భూపాలపల్లిని ఎడ్యుకేషన్ హబ్‌గా మారుస్తామని, ఇండస్ట్రియల్ కారిడార్‌గా తీర్చిదిద్దుతామని అన్నారు. ఈ సమావేశంలో ట్రేడ్ కమిటీ ఛైర్మన్ అయిత ప్రకాశ్‌రెడ్డి, ఏఐసీసీ సభ్యుడు చల్లూరి మధు, రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్, నాయకులు రాంనర్సింహారెడ్డి, చాడా రఘునాథ్‌రెడ్డి, దేవన్, కరుణకర్, కొంరయ్య, రాజేందర్, అప్పం కిషన్, బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలును పకడ్బందీగా చేపట్టాలి

- వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎస్ శాంతికుమారి

భూపాలపల్లి కలెక్టరేట్/ములుగు కలెక్టరేట్, మార్చి 26: యాసంగి ధాన్యం కొనుగోలును పకడ్బందీగా చేపట్టేందుకు ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అన్నారు. వరి కోతలు కొనసాగుతున్న నేపథ్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను విస్తృతంగా ఏర్పాటు చేయాలన్నారు. హైదరాబాద్‌లోని బీఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయం నుంచి మంగళవారం ఆమె వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. భూపాలపల్లి కలెక్టరేట్ నుంచి కలెక్టర్ భవేష్ మిశ్రా, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డీఎస్‌వో నర్సింగరావు, డీఎం రాఘవేందర్, ములుగు కలెక్టరేట్ నుంచి కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ మహేందర్‌జీ, డీఆర్‌డీవో శ్రీనివాస్‌కుమార్, డీసీఎస్‌వో రాంపతి, డీసీవో సర్దార్‌సింగ్, జిల్లా వ్యవసాయాధికారి విజయ్‌చంద్ర, రవాణాధికారి సిరాజ్ అహ్మద్, లీగల్ మెట్రాలజీ అధికారి శ్రీలత, మార్కెటింగ్ సెక్రటరీ సుచిత్ర పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేయాలన్నారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా కొనుగోళ్లు చేపట్టాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని తరలించేందుకు వాహనాలను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ప్యాడీ క్లీనర్లు, డిజిటల్ వేయింగ్ మిషన్లు, టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలన్నారు. గన్నీ సంచుల కొరత రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. రైస్ మిల్లుల పనితీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ 2023-24 సీఎంఆర్ రైస్ డెలివరీని వేగవంతం చేయాలని అన్నారు. వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణకోసం ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని ఆదేశించారు.

ఈనెల 29న బ్రహ్మాండమైన విడుదల



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

మరియు మీ అభిమాన థియేటర్లలో

SUPER HIT నేడే చూడండి



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.15,2.30,6.15,9.30

విజయవంతమైన 3వ వారం



కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.15,6.00,9.15

GLOBAL CINEMAS LLP

విజయవంతమైన 3వ వారం




దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.15,6.00,9.15

వినాయక్‌నగర్‌లో మహిళ అదృశ్యం

వరంగల్ క్రైం, మార్చి 26: మతిస్థిమితం లేని మేకల లక్ష్మి(34) అనే మహిళ అదృశ్యం అయిన సంఘటన కాకతీయ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. స్టేషన్‌పరిధిలోని వినాయక్‌నగర్‌లో నివాసం ఉంటున్న లక్ష్మి సోమవారం అర్ధరాత్రి ఇంటి నుంచి వెళ్లిపోయింది. ఆమెకు మతిస్థిమితం సరిగా ఉండదు. ఈ విషయాన్ని కేయూ ఎస్‌ఐ రాజ్‌కుమార్ ధ్రువీకరించారు. లక్ష్మి మామ మల్లయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఎస్‌ఐ రాజ్‌కుమార్ తెలిపారు.

ఏప్రిల్ 6న బ్రహ్మాండమైన విడుదల
సందీప్ కిషన్, లావణ్య త్రిపాఠి, జాకీష్రాఫ్
నటించిన సైన్స్ ఫిక్షన్ చిత్రం



స్వప్న 70 - కాటేదాన్ | తాక్కూరి కాంప్లెక్స్ - ఇసిఐఎల్

SBK FILMS - 9849761038/9652052424

ఈనెల 29న బ్రహ్మాండమైన విడుదల





పడిపోయిన రెడీమిక్స్ వాహనాన్ని తీస్తున్న సిబ్బంది

రెడీమిక్స్ వాహనం బోల్తా

డ్రైవర్‌కు స్వల్పగాయాలు

వరంగల్ కార్పొరేషన్, మార్చి 26: హనుమకొండ కేయూ రోడ్డులోని ఈదులవాడు బ్రిడ్జి కింద మురుగుకాల్వలో రెడీమిక్స్ వాహనం బోల్తా పడింది. వాహనం నడుపుతున్న డ్రైవర్ బయట దూకి ప్రాణాలను కాపాడుకున్నాడు. ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో అందరు ఊపిరి పీల్చుకున్నారు. ప్రత్యక్షసాక్షులు తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి.

హనుమకొండ బొక్కలగడ్డ నుంచి ఈదులవాగు ఇటీవల వరద నీరు ఉధృతం కావడంతో ఇళ్లలోకి నీరు చేరుకున్నాయి. అధికారులకు ప్రజలు మొరపెట్టుకోవడంతో మురుగు నీటి కాల్వను వెడల్పు చేసే పనిలో పడ్డారు. అంతేకాకుండా ప్రధాన ముగురుకాల్వ పక్కన ఎత్తుగా ప్రహరీని నిర్మిస్తున్నారు. ఈ గోడ నిర్మాణ పనులు చేసేందుకు మంగళవారం కాల్వలోకి టిప్పర్‌లు, లారీలతోపాటు రెడీమిక్స్ వాహనాన్ని కూడా దింపారు. అయితే రెడీమిక్స్‌లో కంకర కలిపి పోస్తుండగా ఎక్కువ బరువును తట్టుకోలేక బురదలో కుంగిపోయి బోల్తా కొట్టింది. ఇది గమనించిన చట్టుపక్కల వాళ్లు కేకలువేశారు. వెంటనే ప్రమాదాన్ని గమనించి డ్రైవర్ వాహనం నుంచి బయటకు దూకి ప్రాణాలు కాపాడుకున్నారు. అక్కడే ఉన్న ఇంజనీరింగ్ అధికారులు గమనించి ప్రమాదంలో ఎవరూ చిక్కకుండా చొరకవ చూపారు. వెంటనే క్రేన్ సహాయంతో పడిపోయిన రెడీమిక్స్ వాహనాన్ని నిలబెట్టారు. ఎవరికీ ప్రాణనష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. డ్రైవర్‌కు స్వల్పగాయాలు కాగా, ఆస్పత్రికి తరలించి చికిత్స చేయించారు.

ఈనెల 29న బ్రహ్మాండమైన విడుదల



ONE MEDIA 7799090708

FAMILY ENTERTAINER ఈనెల 29న బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ | ఆర్టీ 70ఎంఎం ఎ/సి - సంఘీనగర్

SRI LAKSHMI GAYATRI FILMS 9391176659

రేపే బ్రహ్మాండమైన విడుదల



సప్తగిరి 70 ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 10.45,2.00,5.45,9.00
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
అంజలి 70ఎంఎం ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.15,6.00,9.15

మలయాళం వర్షన్

ఉచిత శిక్షణ దరఖాస్తుల గడువు పొడిగింపు

వడ్డెపల్లి, మార్చి 26 : తెలంగాణ రాష్ట్ర మైనారిటీ స్టడీ సర్కిల్, మైనారిటీ సంక్షేమ జిల్లా శాఖ ఆధ్వర్యంలో గ్రూప్-1 సర్వీసెస్ ఉచిత శిక్షణ కోసం దరఖాస్తుల గడువును ఏప్రిల్ 9 వరకు పొడిగించినట్లు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి మేన శ్రీను ఒక ప్రకటనలో తెలిపారు. వివరాల కోసం సెల్ నంబర్ : 73309 90322 లో సంప్రదించాలని ఆయన కోరారు.

30న కేయూ అకడమిక్ సెనెట్ సమావేశం

కేయూ క్యాంపస్, మార్చి 26: కాకతీయ యూనివర్సిటీ 39వ అకడమిక్ సెనెట్ సమావేశంలో మార్చి 30న శనివారం ఉదయం 11 గంటలకు కేయూ సెనెట్ హాల్‌లో నిర్వహిస్తామని కేయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి.మల్లారెడ్డి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. కేయూ అకడమిక్ సెనెట్ సభ్యులు, డీన్లు, వర్సిటీ కళాశాలల ప్రిన్సిపాల్స్, ఇతర అధికారులు హాజరుకావాలని కోరారు. కాగా, గతంలో మార్చి 28న కేయూ అకడమిక్ సెనెట్ సమావేశం ఉంటుందని ప్రకటించి అనివార్యకారణాల వల్ల 30కి వాయిదా వేశారు.

పలువురికి జరిమానా

హనుమకొండ టౌన్, మార్చి26: మద్యం తాగి వాహనాలు నడుపుతూ పోలీసులకు పట్టుబడ్డ 12 మంది వాహనదారులతో పాటు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడుపుతున్న 10 మందికి జరిమానా విధించారు. వీరిని కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి రమేశ్ డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో రూ.14,100, డ్రైవింగ్ లైసెన్స్ లేని కేసులో 10 మందికి రూ.8,800 జరిమానా విధించినట్లు ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ షూకూర్ తెలిపారు. అదే విధంగా వాహనాలు డ్రైవింగ్ చేస్తూ పట్టుబడ్డ 10 మంది మైనర్లకు రూ. 9,700 జరిమానా విధించామన్నారు.

రాజనీతిశాస్త్ర విభాగాధిపతిగా సంకినేని వెంకట్



కేయూ క్యాంపస్, మార్చి 26: కాకతీయ యూనివర్సిటీ రాజనీతి శాస్త్ర నూతన ఇన్‌చార్జి విభాగాధిపతిగా కాంట్రాక్టు అధ్యాపకులు డాక్టర్ సంకినేని వెంకట్‌ను నియామిస్తూ మంగళవారం కేయూ ఇన్‌చార్జి రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎస్.నరసింహ చారి ఉత్తర్వులు జారీ చేశారు. డాక్టర్ సంకినేని వెంకట్ 2004లో రాజనీతిశాస్త్ర విభాగంలో పార్టుటైమ్ అధ్యాపకులు నియమితులయ్యారు. 2009లో కాంట్రాక్టు అధ్యాపకుడిగా పదోన్నతి పొందారు. డాక్టర్ వెంకట్ జాతీయ సదస్సుల్లో 12 పరిశోధన పత్రాలను ప్రచురించారు. ఇప్పటి వరకు రాజనీతిశాస్త్ర విభాగం ఇన్‌చార్జి విభాగాధిపతిగా పనిచేసిన డాక్టర్ కె.వీరాస్వామి తప్పుకోవడంతో ఖాళీ ఏర్పడింది. నూతన విభాగాధిపతి డాక్టర్ సంకినేని వెంకట్ మార్చి 27న రాజనీతిశాస్త్ర విభాగంలో బాధ్యతలు చేపడుతారు. నూతన విభాగాధిపతిగా నియమితులైన డాక్టర్ సంకినేని వెంకట్‌ను పలువురు బోధన, బోధనేతర సిబ్బంది పరిశోధకలు అభినందించారు.


టెట్.. హాట్ గురూ..

- 5 రెట్లు పెరిగిన దరఖాస్తు ఫీజు
- భారీగా పెరిగిన ఫీజుతో బెంబేలెత్తిపోతున్న అభ్యర్థులు
- ఈ సారి టెట్‌లో ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులకు అవకాశం
- ప్రత్యేక టెట్ నిర్వహించాలని అంటున్న ఇన్‌సర్వీస్ టీచర్లు

వరంగల్ ఎడ్యుకేషన్, మార్చి 26: టెట్ దరఖాస్తు ఫీజు అభ్యర్థులకు ట్రెట్‌గా మారింది. ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) ఉపాధ్యాయ ఉద్యోగార్థులను ఉసూరుమనిపిస్తోంది. గతంతో పోలిస్తే దరఖాస్తు ఫీజును ప్రభుత్వం 5రెట్లు పెంచడంతో దరఖాస్తు చేసుకునేందుకు అభ్యర్థులు బెంబేలెత్తిపోతున్నారు. గత ప్రభుత్వం టెట్ ప్రకటనల్లో ఎస్సీ, ఎస్టీ, వికలాంగులకు దరఖాస్తు ఫీజులో రాయితీలు ప్రకటిస్తే ఇప్పుడు మాత్రం ప్రభుత్వం మెండిచేయి చూపడంతో అభ్యర్థులు ఆందోళనలో ఉన్నారు. భారీగా ఫీజు పెంచడంతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉపాధ్యాయ ఉద్యోగార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా, ఈసారి టెట్‌లో ఇన్‌సర్వీస్ టీచర్లకు అవకాశం కల్పించారు. పదోన్నతుల కోసం ప్రభుత్వం ఇన్‌సర్వీస్ టీచర్లకు టెట్‌లో అర్హత సాధించాలనే నిబంధన పెట్టడంతో వారికి టెట్ తిప్పలు తప్పడం లేదు. అయితే రెగ్యులర్ వారితో కాకుండా పని చేస్తున్న పంతుళ్లకు ప్రత్యేకంగా టెట్ నిర్వహించాలని వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

పెరిగిన దరఖాస్తు ఫీజు

గతంతో పోలిస్తే టెట్ దరఖాస్తు ఫీజును ఈ సారి ప్రభుత్వం 5 రెట్లు పెంచింది. గతంలో దరఖాస్తు ఫీజు రూ.300ఉండగా, రెండు పేపర్లు రాయాలనుకునే అభ్యర్థులు రూ.400 చెల్లించేవారు. అయితే ఇప్పుడు మాత్రం కేవలం దరఖాస్తుకే వెయ్యి రూపాయలతో పాటు అదనంగా పేపర్‌కు మరో వెయ్యి రూపాయలు చెల్లించాల్సి ఉంది. దీనికి తోడు ప్రతీ దరఖాస్తులో ఎస్సీ, ఎస్టీ, వికలాంగులకు ఇవ్వాల్సిన రాయితీని సైతం ప్రకటించ లేదు. దీంతో దరఖాస్తు చేసుకునేందుకు సాధారణ అభ్యర్థులతో పాటు ఎస్సీ, ఎస్టీ, వికలాంగ అభ్యర్థులు దరఖాస్తులు చేసేందుకు ఇబ్బందులకు గురవుతున్నారు. భారీగా పెంచిన ఫీజులను ప్రభుత్వం తగ్గించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.



ఈ ఏడాది ఇన్‌సర్వీస్ టీచర్లకు అవకాశం

ప్రస్తుతం సర్వీస్‌లో ఉన్న టీచర్ల పదోన్నతులకు టెట్ అర్హత సాధించాలని నిబంధలను ప్రభుత్వం విధించడంతో వారికి టెట్ అర్హత తప్పనిసరిగా మారింది. దీంతో టెట్ నోటిఫికేషన్‌లో పనిచేస్తున్న పంతుళ్లకు ఈ సారి టెట్ రాసే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించింది.

ప్రత్యేక టెట్‌ను నిర్వహించాలి..

బీఈడీ, డీఈడీ పూర్తిచేసిన వారితో తమకు టెట్ రాయడం సాధ్యం కాదని పనిచేస్తున్న పంతుళ్ల చెబుతున్నారు. వారి కోసం ప్రత్యేక టెట్‌ను నిర్వహించాలని వివిధ ఉపాధ్యాయ సంఘాల నేతలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. బీఎడ్, డీఎడ్ విద్యార్థులు టెట్‌ను తేలికగా రాసే వీలుంటుందని, పనిచేస్తున్న పంతుళ్ల వారితో పోటీగా పరీక్ష రాసేందుకు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుందనే అభిప్రాయాలను వెలిబుచ్చుతున్నారు. కొన్నేళ్ల కిందట ఉపాధ్యాయ కోర్సులు పూర్తి చేసి ప్రస్తుతం ప్రభుత్వం బడుల్లో పనిచేస్తున్న పంతుళ్ల ఎలా రాస్తారనే వాదనను తెరపైకి తీసుకొస్తున్నారు. ఏళ్ల తరబడి పనిచేస్తున్న ఉపాధ్యాయులు ఏదో ఒక సబ్జెక్టులో మాత్రమే నిష్ణాతులుగా ఉంటారని అయితే అన్ని సబ్జెక్టులతో కూడిన టెట్ రాయడం ఇప్పుడున్న ప్రభుత్వ ఉపాధ్యాయులకు కష్టతరంగా ఉంటుందనే అభిప్రాయాలను వారు వ్యక్తం చేస్తున్నారు

ఫీజులో రాయితీని ఇవ్వాలి..

వల్లాల ముకుందం, హనుమకొండ, అభ్యర్థి



టెట్ దరఖాస్తు ఫీజులో ఎస్సీ, ఎస్టీ, వికలాంగులకు రాయితీని ప్రకటించాలి. గత టెట్ పరీక్షకు ప్రభుత్వం ఫీజు రాయితీని ప్రకటించింది. ప్రభుత్వం టెట్ ఫీజుకు రాయితీని కల్పించి బలహీన వర్గాల విద్యార్థులు టెట్‌కు దరఖాస్తులు చేసుకునేలా చేయాలి.

ఫీజు తగ్గించాలి..

బి. మమత, టెట్ అభ్యర్థి, హనుమకొండ



టెట్ దరఖాస్తుకు ప్రభుత్వం భారీగా ఫీజులు పెంచింది. నిరుద్యోగులమైన మా దగ్గర వేలకు వేలు దరఖాస్తు ఫీజులు వసూల్ చేయడం సరికాదు. ఉద్యోగాలు రాకే ఇప్పటికే వయస్సు మించి పోతున్నది. ఇప్పుడు అధిక ఫీజులతో దరఖాస్తుకు దూరం చేయొద్దు.

మార్కుల కోసం రాసేవారికి గుదిబండ

చంద్రగిరి సునిల్‌కుమార్, తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరం



టెట్‌కు దరఖాస్తు చేసుకునే నిరుద్యోగులకు టెట్ ఫీజుభారంగా మారింది. గతంలో టెట్ అర్హత సాధించిన అభ్యర్థులు సైతం ఎక్కువ మార్కుల కోసం మరోసారి టెట్ రాయాలనకునే అభ్యర్థులకు ఫీజు గుదిబండగా మారింది. ఎస్సీ, ఎస్టీ, వికాలంగులకు ఫీజులో రాయితి కల్పించాలని, ఫీజు తగ్గించాలి.

ఇన్‌సర్వీస్‌కు ప్రత్యేక టెట్ నిర్వహించాలి

గుర్రపు రాజు, ప్రభుత్వ ఉపాధ్యాయుడు, హనుమకొండ



ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులకు ప్రత్యేక టెట్ నిర్వహించాలి. రెగ్యులర్ విద్యార్థులతో కలిసి టెట్ రాయడం ఉపాధ్యాయులకు కష్టతరంగా ఉంటుంది. ఎప్పుడో చదివిన ఉపాధ్యాయులు ఇప్పుడు పరీక్ష రాయడం ఇబ్బందిగానే ఉంటుంది. అన్ని సబ్జెక్టులతో కూడిన టెట్ రాయడం ఇప్పుడున్న ఉపాధ్యాయులకు కష్టంగానే ఉంటుంది.

ఎమ్మెల్యే నాయినిని కలిసిన ఐఆర్ఎస్ అధికారి అపూర్వ



కేయూ క్యాంపస్, మార్చి 26: హనుమకొండ ఎక్సైజ్‌కాలనీ ప్రాంతానికి చెందిన మహారాష్ట్ర ఐఆర్ఎస్ అధికారి మంద అపూర్వ మంగళవారం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డిని తన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేశారు. కేయూ రిటైర్డు ఎకానమిక్స్ విభాగం ప్రొఫెసర్ మంద అశోక్‌కుమార్ కూతురు అపూర్వ ఐఆర్ఎస్ సాధించడంపై ఎమ్మెల్యేనాయిని రాజేందర్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. నాయిని కలిసిన వారిలో ప్రొఫెసర్ మంద అశోక్‌కుమార్, మంద అభినవ్‌లున్నారు.

రైల్వేస్టేషన్‌లో గుర్తుతెలియని వ్యక్తి మృతి



గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం

కాజీపేట, మార్చి 26: కాజీపేట రైల్వేస్టేషన్‌లో గుర్తుతెలియని వ్యక్తి మృదేహం లభ్యమైంది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కాజీపేట రైల్వే స్టేషన్ ఒకటో నంబర్ ప్లాట్‌ఫాంలో మంగళవారం ఉదయం ఓ గుర్తుతెలియని వ్యక్తి మృతి చెంది ఉన్నాడు. మృతుడి వయస్సు 55 నుంచి 60 యేళ్లు ఉంటాయని, తెలుపు రంగు, పొడవు ముఖం, తెల్ల గడ్డం, బ్లూ గీతల షర్ట్, వైట్ కలర్ లైనింగ్ ప్యాంటు ధరించి ఉన్నాడు. ఆనవాళ్ల బట్టి చూస్తే మృతుడు లిఫ్ట్ పక్కనే పడుకుని నిద్రలోనే మృతి చెందినట్లు పోలీసులు భావిస్తున్నారు. మృతుడి జేబులో కళ్యాణ్ జంక్షన్ నుంచి కాజీపేట అనే రైలు టిక్కెట్ ఉంది. గుర్తించడానికి ఇతరత్రా ఏ ఆధారాలు లేవు. ప్రయాణికుల సమాచారం మేరకు ఘటనాస్థలికి వెళ్లి మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని ఎంజీఎంలో భద్రపరచామన్నారు. ఆచూకీ తెలిసిన వారు కాజీపేట రైల్వే పోలీస్ స్టేషన్ ఫోన్ నంబరు 87126 58609, 99498 59108 కు సంప్రదించాలని రైల్వే పోలీసులు తెలిపారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



ఎస్.శ్రీనివాస్ (ఫైల్)

కాజీపేట, మార్చి 26: రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఓ వ్యక్తి చికిత్సపొందుతూ మంగళవారం మృతి చెందాడు. కాజీపేట ఇన్‌స్పెక్టర్ వై.సుధాకర్‌రెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కాజీపేట విష్ణుపురికి చెందిన ఎస్.శ్రీనివాస్ (47) ఓ ప్రైవేట్ స్కూల్‌లో పీఈటీగా పనిచేస్తున్నాడు. ఈ నెల 24న రహ్మత్‌నగర్‌లో రోడ్డు దాటుతుండగా ఆటో ఢీకొంది. తీవ్రగాయాలపాలైన శ్రీనివాస్‌ను కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం ఎంజీఎంకు తరలించారు. చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందాడు. మృతుడికి ఇద్దరు కుమారులు ఉన్నారు. మృతుడి భార్య ఎస్.పద్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

రాజనీతిశాస్త్రంలో మాధవికి డాక్టరేట్



మాధవి

కేయూ క్యాంపస్, మార్చి 26: కాకతీయా యూనివర్సిటీ రాజనీతిశాస్త్ర విభాగం పరిశోధకురాలు కె.మాధవికి డాక్టరేట్ ప్రకటించినట్లు మంగళవారం కేయూ పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ శ్రీరామోజు నరసింహచారి తెలిపారు. స్టేట్ డెవలప్‌మెంట్ అండ్ డిస్లెస్‌మెంట్: ఏస్టడీ ఆఫ్ ఇరిగేషన్ ఇన్ తెలంగాణ స్టేట్ అనే అంశంపై కేయూ రాజనీతిశాస్త్ర విభాగం ప్రొఫెసర్ జి.సంజీవరెడ్డి పర్యవేక్షణలో మాధవి డాక్టరేట్ పూర్తి చేశారు. డాక్టరేట్ పొందిన మాధవి హనుమకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాజనీతిశాస్త్ర అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా మాధవిని పలువురు అభినందించారు.

చరిత్రవిభాగంలో అనితకు..



ఈ. అనిత


కాకతీయ యూనివర్సిటీ చరిత్ర విభాగం పరిశోధకురాలు ఈదులకంటి అనితకు డాక్టరేట్ ప్రకటించినట్లు మంగళవారం కేయూ పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ శ్రీరామోజు నరసింహచారి తెలిపారు. 'ద రోల్ ఆన్ బద్దం ఎల్లారెడ్డి ఇన్ లెఫ్టిస్ట్ మూమెంట్స్ ఇన్ తెలంగాణ' అనే అంశంపై కేయూ చరిత్ర విభాగం ప్రొఫెసర్ పి.సదానందం పర్యవేక్షణలో అనిత డాక్టరేట్ పూర్తి చేశారు. డాక్టరేట్ పొందిన అనిత హనుమకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చరిత్రవిభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా అనితను పలువురు అభినందించారు.

జేఎన్‌యూలో ప్రొఫెసర్ రామేశ్వరం ప్రసంగం

కేయూ క్యాంపస్, మార్చి 26: కేయూ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగం రిటైర్డు ప్రొఫెసర్ జి.రామేశ్వరంనకు అరుదైన అవకాశం లభించింది. 18-20 తేదీల్లో న్యూఢిల్లీలోని జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీలో 8వ ప్రపంచ కాన్సర్ కాంగ్రెస్ -2024 కాన్వకేషన్‌లో ప్రసంగించారు. నేచర్ క్యూర్ మెథడ్స్ ఇన్ ది మేనేజ్‌మెంట్ ఆఫ్ కాన్సర్- టూ సెంచరీస్ హిస్టోరికల్ ఎవిడెన్సెస్ ఆఫ్ ది వరల్డ్ అనే అంశంపై విస్తృత కీలక ప్రసంగం చేశారు. ఈ సందర్భంగా మంగళవారం కేయూ వీసీ ప్రొఫెసర్ తాటికొండ రమేశ్‌ను కేయూ పరిపాలన భవనంలో మర్యాదపూర్వకంగా కలిశారు. తన ప్రసంగం విశేషాలను వీసీ రమేశ్‌తో పంచుకుని తనకిచ్చిన ప్రశంసాపత్రాన్ని ప్రదర్శించారు.

విజయవంతమైన 2వ వారం

వెండి తెరపై ఘన చరిత్ర సృష్టిస్తున్న, గత చరిత్ర బాక్సాఫీస్ దగ్గర విజయపథంగా దూసుకుపోతున్న



సంధ్య 70ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.15,6.00,9.15

రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
అర్జున్ 70 - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30
తారకరామ - కాచిగూడ 11.15,2.15
లక్ష్మీకళ - మూసాపేట్ 11.20,6.20
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 2.30PM
శ్రీకృష్ణ 70 - ఇ.సి.ఐ.ఎల్ 11.15,2.15,6.15,9.15
సంపూర్ణ - వనస్థలిపురం 2.15,9.15
వెంకటసాయి 70 - కీసర 11.00,2.00,6.00,9.00
రంగ 70ఎంఎం - జీడిమెట్ల 2.00,9.00
అంజలి 70 - సికింద్రాబాద్ 11.00,2.15,6.00,9.15
శ్రీకృష్ణ 70 - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00
పృథ్వీ 70ఎంఎం - కాటెదాన్ 2.15,9.00
లక్ష్మి - శంషాబాద్ 11.30,2.30,6.00,9.00
శ్రీలక్ష్మి కమం - అల్వాల్ 11.00,2.00,6.00,9.00
మెట్రో 70 - బహదూర్‌పుర 11.00,2.00,6.00,9.00
ప్రసాడ్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 3.15,8.30
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 12.20,7.15
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 4.20,10.35
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 7.50,10.45
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 7.00pm
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 4.25pm
PVR గలేరియా - పంజాగుట్ట 4.25,10.50
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 11.00pm
PVR 4.25,10.50
PVR 10.40pm
PVR 11.00pm
PVR 12.30,6.45,10.00
2.40pm
5.00pm
2.15,10.00
10.30,7.40
10.40,7.10
10.20,7.30,10.30
4.15,10.20
4.30,10.00
8.00,10.10
4.30,10.50
1.20,10.20
10.40,4.20,7.30
10.40,4.20,10.30
1.35,4.30,10.30
1.15,10.30
1.20,7.35
10.35,1.40,7.30,10.40
5.00,10.50
10.50,5.00,10.50
5.00,10.50
10.10pm
12.30,6.45,10.00
10.00pm
10.30pm
5.00,10.30
4.45,10.30
9.15pm
9.30pm
11.15,2.45,6.15,9.45
1.30,7.30
1.30,4.30,10.40

వరంగల్ | నిజామాబాద్ | ఖమ్మం | కరీంనగర్ | మహబూబ్‌నగర్ | నల్గొండ | ఆదిలాబాద్ | మెదక్ | రంగారెడ్డి

BHUVANESHWARI PICTURES



కేసీఆర్ బొకే ఇస్తున్న కావ్య

కేసీఆర్‌ను కలిసిన కడియం కావ్య

రాంనగర్, మార్చి 26: వరంగల్ లోక్‌సభ బీఆర్ఎస్ అభ్యర్థి కడియం కావ్య టీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. మంగళవారం హైదరాబాద్‌లో కేసీఆర్‌ను కావ్య కలిసి తనపై నమ్మకంతో వరంగల్ బీఆర్ఎస్ టికెట్ ప్రకటించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. లోక్‌సభ ఎన్నికల్లో విజయం సాధించాలని కడియం కావ్యను ఈ సందర్భంగా కేసీఆర్ ఆశీర్వదించారు.

రావు పద్మను కలిసిన ఆరూరి రమేశ్



పద్మకు బొకే ఇస్తున్న అరూరి

హనుమకొండ టౌన్, మార్చి26: బీజేపీ పార్టీ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మను మంగళవారం వరంగల్ లోక్‌సభ బీజేపీ అభ్యర్థి ఆరూరి రమేశ్ హంటర్‌రోడులోని పద్మ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రావు పద్మ అమరేందర్‌రెడ్డి దంపతులను శాలువాతో సన్మానించారు. పద్మ భర్త అమరేందర్ రెడ్డి జన్మదిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.



ఆలయంలో మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు



కొమ్మాలకు వచ్చిన బీజేపీ నాయకులు

భక్తజన సంద్రంగా కొమ్మాల జాతర

పోలీసుల హెచ్చరికలు బేఖాతరు ● హోరెత్తిన రాజకీయ ప్రభల జోరు ● గిర్నిబావిలో ట్రాఫిక్ జామ్ ఇబ్బందులు పడిన కొమ్మాల జాతర భక్తులు ● లక్షమందికి పైగా దైవదర్శనం చేసుకున్న భక్తులు

గీసుగొండ/దుగ్గొండి, మార్చి 26: వరంగల్ జిల్లా గీసుగొండ మండలం కొమ్మాల శ్రీలక్ష్మీనరసింహస్వామి జాతరకు రెండోరోజు మంగళవారం భక్తులు పోటెత్తారు. భక్తుల తాకిడితో భక్తజన సంద్రంగా మారింది. దాదాపు లక్షపైగా భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు ఆలయ ఈవో శేషగిరి తెలిపారు. ప్రత్యేక దర్శన క్యూలైన్‌లో కూడా భక్తుల రద్దీ కనబడింది. వరంగల్ తదితర ప్రాంతాల నుంచి నుంచి ఎడ్ల బండ్లపై వచ్చిన భక్తులు రోడ్ల పక్కనే విడిది చేశారు. వరంగల్ నుంచి జాతర వరకు ఎండ్లబండ్ల ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కోడ్ ఉన్న నేపథ్యంలో డీసీపీ, ఏసీపీలు రాజకీయ ప్రభలపై విధించినా, రాజకీయ నాయకులు పట్టించుకోలేదు. ప్రభలకు పార్టీ జెండాలు, ఫ్లెక్సీలు, సీఎం, ఎమ్మెల్యేల ఫొటో కటౌట్‌లు ఏర్పాటు చేసుకొని డీజేలతో అట్టహాసంగా తరలివచ్చారు. ప్రభల తరలింపులో కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకుల మధ్య స్వల్ప ఘర్షణ తలెత్తింది. పోలీసులు తక్షణమే స్పందించి ఇరుపక్షాలను శాంతింపచేశారు. నర్సంపేట, దుగ్గొండి, నల్లబెల్లి, చెన్నారావుపేట, సంగెం మండలాలు నుంచి కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్, ఎంసీపీఐ, సీపీఎం పార్టీలకు చెందిన రాజకీయ ప్రభలు పెద్ద సంఖ్యలో తరలివచ్చాయి. ప్రభలకు, జాతరకు వచ్చే భక్తులకు ఎటువంటి ఆటంకం కలుగకుండా మామునూరు ఏసీపీ తిరుపతి, సీఐ పవన్‌కుమార్, ఎస్ఐలు పర్యవేక్షించారు.

గిర్నిబావిలో ట్రాఫిక్ జామ్

రాజకీయ ప్రభబండ్ల భారీగా తరలిరావడంతో దుగ్గొండి మండలం గిర్నిబావి వద్ద ట్రాఫిక్ స్తంభించింది. దీంతో సుమారు నాలుగు గంటల పాటు జాతరకొచ్చే భక్తులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. గీసుగొండ మండలంలోని కొమ్మాల లక్ష్మీనర్సింహస్వామి జాతర సోమవారం ప్రారంభం కాగా.. మంగళవారం కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, సీపీఎం, ఎంసీపీఐ(యూ) పార్టీలు పోటాపోటీగా ప్రభబండ్లను రూపొందించాయి. కాంగ్రెస్ ప్రభబండిని నర్సంపేట్ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, బీఆర్ఎస్ ప్రభను మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ప్రారంభించారు. వాటితో పాటు చెన్నారావుపేట, నర్సంపేట, నల్లబెల్లి, నెక్కొండ మండలాలకు చెంది న ప్రభబండ్లు కూడా గిర్నిబావి కేంద్రానికి చేరుకొని డప్పుచప్పుళ్లు, డీజే పాటలు, కోలాటం, ఆటపాటలతో ర్యాలీగా జాతరకు తరలాయి. ఈ క్రమంలో గిర్నిబావి ప్రధాన రహదారిపై ట్రాఫిక్ స్తంభించింది. అటు జాతరకు వెళ్లే భక్తులు ఇబ్బందులు పడగా.. బీఈడీ పరీక్షలకు వెళ్లే విద్యార్థులు నాలుగు కిలోమీటర్ల వరకు నడిచి వెళ్లడం కనిపించింది. అలాగే వరంగల్‌కు వెళ్లే ఆర్టీసీ బస్సులను నాచినపల్లి నుంచి లక్ష్మీపురం, మచ్చాపురానికి మళ్లించారు. డీసీపీ రవీందర్, ఏసీపీ కిరణ్‌కుమార్, సీఐలు రాజగోపాల్, రమణమూర్తి, చంద్రమోహన్‌లతోపాటు సబ్ డివిజన్ ఎస్సైలు జక్కుల పరమేశ్, రఘుపతి, రామారావు, గాదె అరుణ్‌కుమార్‌లతో సీఆర్‌పీ పోలీసులు గిర్నిబావి రహదారికి చేరుకుని వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించారు.



జాతరకు వస్తున్న రాజకీయ ప్రభలు

ఎర్రగట్టు జాతరలో భక్తుల సందడి



దర్శనం కోసం క్యూలైన్‌లో నిల్చున్న భక్తులు



ఎర్రగట్టు వేంకటేశ్వరస్వామిని దర్శించుకుంటున్న సంగారెడ్డి ఎస్పీ రూపేష్ దంపతులు

హసన్‌పర్తి, మార్చి 26: ఎర్రగట్టు వేంకటేశ్వర స్వామి జాతరలో రెండో రోజు మంగళవారం భక్తులు వెంకన్న స్వామిని దర్శించుకున్నారు. ఉదయం ఆలయ అర్చకులు వేదాంతం పార్థసారదాచార్యులు, ఆరుట్ల శ్రీనివాసచార్యులు ఉదయం స్వామివారికి పూజలు, పుష్పాభిషేకం నిర్వహించారు. భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. సాయంత్రం చిన్న చక్రముల బండ్లు తిరిగాయి. జాతరలో వెలిసిన దుకాణాల్లో భక్తుల సందడి నెలకొంది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీసులు బందోబస్తును నిర్వహించారు. విశ్వక్సేన సేవా సమితి ఆధ్వర్యంలో మహాన్నదాన కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కిషన్‌రావు, ధర్మకర్తలు ఆరెల్లి వెంకటస్వామి, వింజమూరి రమణ, పెద్దమ్మ సురేష్, జన్ను శైలజ, సంపత్ యాదవ్, విశ్వక్సేన సమితి సభ్యులు పాల్గొన్నారు.

ఫైల్ కదలాలంటే.. పైసలు ఇవ్వాల్సిందే!

సింగరేణి పర్సనల్ డిపార్ట్‌మెంట్‌లో అవినీతి పెరిగిదంటున్న కార్మికులు

కాకతీయఖని, మార్చి 26: సింగరేణి భూపాలపల్లి ఏరియా పర్సనల్ డిపార్ట్‌మెంట్‌లో కొందరు ద్వితీయశ్రేణి అధికారుల తీరు ఇష్టారాజ్యంగా మారిందని తెలుస్తోంది. జీఎం కార్యాలయం అడ్డాగా ముడుపుల పర్వం కొనసాగుతోందని కార్మికులు అంటున్నారు. పైసలు ముట్టనిదే ఫైళ్లు కదలని దుస్థితి నెలకొందనే ఆయా సంఘాల నేతలు ఆరోపిస్తున్నారు.

సింగరేణి భూపాలపల్లి ఏరియా జీఎం కార్యాలయంలో నిర్దేశిత పనిగంటల ప్రకారం ఉదయం 9 నుంచి సాయంత్రం 6 వరకు విధులు నిర్వర్తించాల్సి ఉన్నా డ్యూటీ ముగిశాక కూడా కొందరు అధికారులు అక్కడే ఉంటారని, ఆ సమయంలో ముడుపులకు తెరతీస్తారని కార్మికులు అంటున్నారు. ఏదైనా పని నిమిత్తం కార్యాలయానికి కార్మికులు వస్తే అధికారులు వారిని ఏదో ఒక సాకుతో వెనక్కి పంపుతారని, అప్పుడు ద్వితీయశ్రేణి అధికారులు వారిని దగ్గరకు పిలిచి 'మీ పని కావాలంటే డబ్బులు ఇవ్వాల్సి ఉంటుంది' అని అక్రమ వసూలుకు పాల్పడుతుంటారనే ఆరోపణలు ఉన్నాయి.

మచ్చుకు కొన్ని...

తన ఉద్యోగం తన కూతురుకు ఇవ్వడం కోసం ఓ సింగరేణి అధికారి వద్దకు దరఖాస్తు చేసుకున్నానని, ఫైల్ కదలాలంటే రూ. 20 వేలు ముట్టజెప్పాలని ఆయన డిమాండ్ చేశాడని ఓ కార్మికుడు తెలిపాడు. తన వద్ద అంత డబ్బులేదని చెబితే కార్యాలయం చుట్టూ తిప్పించుకున్నాడని ఆవేదన వ్యక్తం చేశాడు. చివరకు రూ. 15 వేలు సమర్పించుకోవాల్సి వచ్చిందని తెలిపాడు. మరో కార్మికుడు తన ఇంటి పేరులో ఒక అక్షరం తప్పు ఉండడంతో అదే అధికారి రూ.30వేలు డిమాండ్ చేశాడని ఆరోపించాడు. తన పేరులో సింగరేణి అధికారుల నిర్లక్ష్యంతో తప్పు పడడంతో సరిచేసి తన తండ్రి ఉద్యోగం తనకు ఇప్పించడం కోసం రూ. 20వేలు ముట్ట చెప్పాల్సి వచ్చిందని మరో కార్మికుడు ఆవేదన వ్యక్తం చేశాడు. తనకు అన్ని అర్హతలు ఉన్నప్పటికీ క్వార్టర్ కేటాయించేందుకు ఓ అధికారి మధ్యవర్తి ద్వారా రూ. 40వేలు తీసుకున్నాడని మరో కార్మికుడు తెలిపాడు.

పనినిబట్టి పైసలు!

సింగరేణి కార్మికులు తమ ఉద్యోగం తమ పిల్లలకు ఇప్పించేందుకు యాజమాన్యానికి దరఖాస్తు చేసుకుంటారు. అయితే.. గతంలో చాలా మంది కార్మికులు చదువులేకపోవడంతో ఇంటి పేర్లు, పిల్లల పేర్లు, పుట్టిన తేదీని సరిగ్గా నమోదు చేయించుకోలేదు. అప్పటి అధికారులు కూడా కొన్ని తప్పులు రాసేవారు. అవి ఇప్పుడు కార్మికులకు శాపంగా మారాయి. వాటిని సవరించేందుకు సింగరేణి అధికారులు ఒక్కో పనికి ఒక్కో రేటు వసూలు చేస్తూ కార్మికుల వద్ద నుంచి పైసలు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. పేరులో చిన్న చిన్న పొరపాట్లను సవరించేందుకే రూ.20వేల నుంచి రూ.50 వేల వరకు తీసుకుంటున్నారని కార్మికులు అంటున్నారు. ఇటీవల నూతన ఉద్యోగులు ఐదుగురి నుంచి ఓ అధికారి సుమారు రూ. లక్ష తీసుకున్నట్లు సమాచారం.

ఆ సారు రూటే సప'రేటు'!

పేరు, ఇంటిపేరులో తప్పుల సవరణ కోసం, ఇంటర్నల్ బదిలీలు, డిప్యూటేషన్, క్వార్టర్ల కేటాయింపు తదితర అవసరాల నిమిత్తం సింగరేణి కార్మికులు పర్సనల్ డిపార్ట్‌మెంట్‌ను ఆశ్రయిస్తారు. వారి అవసరాలను ఓ అధికారి ఆదాయంగా మలుచుకుంటున్నాడనే ఆరోపణలు ఉన్నాయి. రకరకాల సాకులు చెప్పి కార్యాలయం చుట్టూ తిప్పించుకుంటాడని, చివరకు ఓ మధ్యవర్తి రంగ ప్రవేశం చేసి ముడుపులకు తెర తీస్తాడనే ప్రచారం జోరుగా సాగుతోంది. డబ్బులు ఇస్తేనే పని అవుతుందని మధ్యవర్తి చెప్పడంతో చేసేదేమీ లేక చెల్లించుకోవాల్సి వస్తుందని కార్మికులు అంటున్నారు. ఫోన్‌పే, గూగుల్‌పే, ఆన్‌లైన్ లావాదేవీలతో బండారం బయటపడుందని నగదు రూపంలోనే డబ్బులు వసూలు చేస్తుంటారని తెలుస్తోంది. డబ్బులు చేతికి ఇవ్వకుండా టేబుల్ డ్రాలో వేసి వెళ్లాల్సిందిగా చెబుతుంటారని బాధితులు చెబుతున్నారు.

కార్మిక సంఘాల చెంతకు బాధితులు

సింగరేణి అధికారుల బారిన పడ్డ ఉద్యోగులు కార్మిక సంఘాల నాయకులను ఆశ్రయిస్తున్నారు. సర్వీస్ రికార్డుల్లో ఏమైనా తప్పులు ఉంటే వాటిని సవరించి తమ వారసులకు ఉద్యోగాలు ఇప్పించాల్సిన సమయంలో సింగరేణి అధికారులు డబ్బులు అడుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డబ్బులు తీసుకుని కూడా పనిచేయడం లేదని మరికొందరు చెబుతున్నట్లు నాయకులు చెబుతున్నారు. తమ సమస్యకు పరిష్కార మార్గం చూపాలంటూ కార్మిక సంఘాల కార్యలయాల చుట్టూ బాధితులు తిరుగుతున్నారు. వారి సమస్యను పైస్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లి వారికి న్యాయం చేస్తామని నాయకులు చెబుతున్నారు.

దశాల వారీ ఆందోళనలకు సిద్ధమవుతున్న ఏఐటీయూసీ

సింగరేణి పర్సనల్ డిపార్ట్‌మెంట్‌లోని కొందరు అధికారుల తీరుతో ఏఐటీయూసీ నాయకులు దశల వారీ ఆందోళనలకు సిద్ధమయ్యారు. పైసలు ఇవ్వందే కార్మికుల పనులు కావడంలేదని, జీఎం కార్యాలయం అవినీతికి నిలయంగా మారిందని, దానిని అడ్డుకునేందుకు భూపాలపల్లి బ్రాంచి కమిటీ ఆధ్వర్యంలో జీఎం కార్యాలయం ఎదుట వంద మందితో రిలే నిరాహార దీక్షలకు పూనుకుంటామని బ్రాంచి కార్యదర్శి మోటపలుకుల రమేష్ తెలిపారు. పర్సనల్ డిపార్ట్‌మెంటులో చేతులు తడపందే పనులు జరగడంలేదని, మేనేజర్, ఏజెంట్ స్థాయిలో ఇంటర్వ్యూ జరిగినప్పటికీ, పర్సనల్ డిపార్ట్‌మెంట్ అధికారులు కార్మికులు వారి కుటుంబ సభ్యులను ఆఫీసుకు పిలిపించుకుని వారి వద్ద నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపిస్తున్నారు.

తాగునీటి ఎద్దడిని నివారించాలి : అదనపు కలెక్టర్



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ శ్రీజ

ములుగు కలెక్టరేట్, మార్చి 26: వేసవిలో జిల్లాలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా అధికారులు పకడ్బందీ చర్యలు చేపట్టాలని, ముందస్తుగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ పి.శ్రీజ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లాస్థాయి అధికారులతో వేసవి తాగునీటి ఎద్దడి పరిష్కారంపై సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. శ్రీజ మాట్లాడుతూ గ్రామాల వారిగా జనాభా, నీటి నిల్వ సామర్థ్యం, మిషన్‌భగీరథ ట్యాంకులు, చేతిపంపులు తదితరాల వివరాలను సేకరించాలన్నారు. నిరుపయోగంగా ఉన్న చేతిపంపులను మరమ్మతు చేయించి వాడుకలోకి తేవాలని సూచించారు. ప్రత్యేకంగా వాటర్ రిజిష్టర్‌ను ఏర్పాటు చేసుకొని నూతన పనుల నిర్వహణ, మరమ్మతుల సమాచారాన్ని ఎప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు. నీటి ఎద్దడి ఉన్న గ్రామాలను గుర్తించి ప్రతీ ఇంటికి నీరందేలా చర్యలు చేపట్టాలన్నారు. అధికారులు అప్రమత్తతో పనిచేసి వేసవి కష్టాల నుంచి ప్రజలను కాపాడాలని అన్నారు. ఈ సమావేశంలో డీఆర్‌డీవో శ్రీనివాస్, ఎన్‌పీడీసీఎల్ డీఈ నాగేశ్వర్‌రావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఈ మల్లేశం, ఆయా మండలాలు, గ్రామాల ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

ఉపాధిహామీ పనుల్లో నిర్లక్ష్యం చేయొద్దు

వెంకటాపూర్ (రామప్ప), మార్చి 26: జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పనుల్లో నిర్లక్ష్యం చేయొద్దని క్వాలిటీ కంట్రోల్ అధికారి కేవత్ ధరంసింగ్ అన్నారు. మంగళవారం ఆయన లక్ష్మీదేవిపేట, లక్ష్మీపురం గ్రామాల్లో పర్యటించారు. లక్ష్మీదేవిపేటలోని తుమ్మలకుంట, పెద్దమ్మకుంట, రోడ్డు పనులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జాతీయ ఉపాధిహామీ పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్లు అప్రమత్తంగా ఉంటూ కూలీలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. ఆయన వెంట టెక్నికల్ అసిస్టెంట్ కొరె కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్లు రాధిక, భాస్కర్, రామాచారి, మేట్లు శ్రీను, భిక్షపతి తదితరులు ఉన్నారు.

రేపు రామప్ప హుండీ లెక్కింపు

వెంకటాపూర్ (రామప్ప), మార్చి 26: సుప్రసిద్ధ రామప్ప రామలింగేశ్వరస్వామి దేవస్థానం హుండీలను గురువారం కల్యాణ మండపంలో ఆలయ ఇన్‌స్పెక్టర్ ఆధ్వర్యంలో కానుకలను లెక్కించనున్నట్లు ఈవో బిల్లా శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. మహా శివరాత్రి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన హుండీలను లెక్కించనున్నట్లు పేర్కొన్నారు.

చెరువులపై గిరిజనులకు హక్కులు కల్పించాలి



ఐటీడీఏ పీవోకు వినతిపత్రం అందిస్తున్న నాయకులు

ఏటూరునాగారం రూరల్, మార్చి 26:ఏజెన్సీలోని చెరువులు, కుంటలు, ప్రాజెక్టులపై గిరిజనులకు పూర్తి హక్కులు కల్పించి మత్స్య సంపదను వృద్ధి చేయాలని గిరిజన మత్స్య పారిశ్రామిక సహకారం సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సిద్ధబోయిన సురేందర్ అన్నారు. మండల కేంద్రంలోని ఐటీడీఏ కార్యాలయంలో ఐటీడీఏ పీవో చిత్రా మిశ్రాకు ఈ మేరకు ఆ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం వినతిపత్రం అందజేశారు. అనంతరం ఐటీడీఏ ఆవరణలో తొమ్మిది మండలాల గిరిజన మత్స్య సంఘాల నాయకులతో సమావేశం నిర్వహించి మాట్లాడుతూ ఏజెన్సీ మత్స్య సంపదను వృద్ధి చేయడానికి వీలైనన్ని అవకాశాలున్నాయన్నారు. తద్వారా గిరిజనుల యువకులకు మెరుగైన ఉపాధి అవకాశాలు దొరుకుతాయన్నారు. గిరిజన మహిళలకు చేపల వంటకాలపై ప్రత్యేక శిక్షణ తరగతులు ఐటీడీఏ ఆధ్వర్యంలో ఇప్పించాలన్నారు. గిరిజన మత్స్యకారులకు వలలు, ద్విచక్రవాహనాలు, పడవలు, సీతాల యంత్రాలు, మార్కెటింగ్ షెడ్స్, మత్స్యకారు భవనాలను ఐటీడీఏ ద్వారా ఇప్పించాలని ఆయన కోరారు. అనంతరం సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా ఎట్టి పాపారావు, ప్రధాన కార్యదర్శిగా ఆలం భాస్కర్, సహాయ కార్యదర్శిగా వజ్జ నరేందర్, కోశాధికారిగా ఆదినారాయణ, ఆర్గనైజింగ్ సభ్యులుగా సుధాకర్, మడప శ్రీనివాస, సాంబయ్య, జనార్దన్, చంద్రయ్య, కృష్ణారావు, శ్రవణ్‌కుమార్‌ను ఎన్నుకున్నారు.

మృతుల కుటుంబాలను పరామర్శించిన సీతారాంనాయక్

వెంకటాపూర్ (రామప్ప), మార్చి 26 : హోలీ వేడుకల సందర్భంగా రోడ్డు ప్రమాదంలో మృతి లక్ష్మీదేవిపేట గ్రామానికి చెందిన ఎంబటి సుశాంత్, తిమ్మాపూర్ గ్రామానికి చెందిన ఉమ్మడి ఉమేష్ కుటుంబాలను మాజీ ఎంపీ సీతారాం నాయక్ మంగళవారం పరామర్శించారు. అంతిమయాత్రల్లో పాల్గొని నివాళులర్పించారు. ఆయన వెంట బీజేపీ ములుగు జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం, ఉపాధ్యక్షుడు జవహర్‌నాయక్, కొత్త సురేందర్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

'అవిశ్వాస' సమావేశం వాయిదా

మల్హర్, మార్చి 26 : తాడిచర్ల పీఏసీఎస్ చైర్మన్ చెప్యాల రామారావుపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టేందుకు మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశం వాయిదా పడింది. కొన్ని అనివార్య కారణాల వల్ల సమావేశం వాయిదా పడిందని, బుధవారం దీన్ని నిర్వహించనున్నామని డీసీవో శైలజ తెలిపారు.

సీఎస్‌ఆర్ నిధుల వినియోగంపై శ్వేతపత్రం విడుదల చేయాలి : బీజేపీ

భూపాలపల్లి కలెక్టరేట్, మార్చి 26: డీఎంఎఫ్‌టీ, సీఎస్‌ఆర్ నిధుల వినియోగంపై కలెక్టర్ శ్వేతపత్రం విడుదల చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నిశీధర్ మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. భూపాలపల్లిలో డీఆర్‌డీవో పీడీగా పనిచేసి అక్రమాలకు పాల్పడి విచారణ ఎదుర్కొని మహబూబాబాద్‌కు బదిలీ అయ్యి సస్పెండ్ అయిన పురుషోత్తం వివాహారంపై కలెక్టర్ భవేష్ మిశ్రా స్పందించకపోవడం విడ్డురమని విమర్శించారు. జిల్లాలో డీఎంఎఫ్‌టీ నిధులను పురుషోత్తం దుర్వినియోగం చేసినట్లు పెద్ద ఎత్తున ఆరోపణలు ఉన్నాయని పేర్కొన్నారు.

ఉరి వేసుకొని ఆత్మహత్య

మల్హర్, మార్చి 26 : మానసిక స్థితి సరిగా లేక ఓ వ్యక్తి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల కేంద్రమైన తాడిచర్లలో చోటు చేసుకుంది. కొయ్యూర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... తాడిచర్ల గ్రామానికి చెందిన రేకుంట్ల సారయ్య(64) మానసిక స్థితి కొంత కాలంగా సక్రమంగా ఉండటం లేదు. దీనికి తోడు అతడు తాగుడుకు అలవాటు పడ్డాడు. ఇదే క్రమంలో ఇంట్లో తరుచూ గొడవల వల్ల భార్య మధునమ్మ పుట్టింటికి వెళ్లిపోయింది. దీంతో ఇంట్లో ఎవరూ లేని సమయంలో సారయ్య సోమవారం రాత్రి ఉరి వేసుకున్నాడు. మంగళవారం ఉదయం గమనించిన గ్రామస్థులు కుటుంబ సభ్యులు, పోలీసులకు సమాచారం అందించారు. సారయ్య కుమారుడు సంతోష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు కొయ్యూర్ పోలీసులు తెలిపారు.

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరికలు

భూపాలపల్లిటౌన్, మార్చి 26: బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి భారీ చేరికలు జరిగాయి. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ఆధ్వర్యంలో ఏఐసీసీ అధికార ప్రతినిధి సుజాత పాల్, ఏఐసీసీ కోఆర్డినేటర్ కత్తి వెంకటస్వామి సమక్షంలో పలువురు తెలంగాణ ఉద్యమకారులు, బీఆర్ఎస్‌కు చెందిన నాయకులు, కార్యకర్తలు మంగళవారం కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన వారికి నేతలు కండువా కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో తెలంగాణ ఉద్యమకారులు పైడిపల్లి రమేష్, ముద్దమల్ల భార్గవ్, చెరుకుతోట శ్రీరాములు, బీఆర్ఎస్ నాయకులు తాటి వెంకన్న, తాటి అశోక్, షైామావతి, నూకల నర్సింహరెడ్డి, మంతెన రాజేష్, పులి వేణుగోపాల్, లక్ష్మారెడ్డి, వెంకటస్వామి, మొగుళ్లపల్లి ఎంపీపీ యార సుజాత, రాజేశ్వర్‌రావు, ఎంపీటీసీలు మంద సుధాకర్, వివిధ గ్రామాలకు చెందిన సర్పంచ్‌లు, కార్యకర్తలు ఉన్నారు.



సుజాతపాల్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతున్న నేతలు

కాళేశ్వరాలయంలో వరంగల్ సీపీ పూజలు

మహదేవపూర్, మార్చి 26: మండలంలోని శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారిని వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝా మంగళవారం దర్శించుకున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి ఆలయానికి వచ్చిన ఆయనకు అర్చకులు స్వాగతం పలికారు. స్వామి వారి దర్శనాల అనతరం సీపీ అమ్మవారి ఆలయంలో కుంకుమ పూజలు చేశారు. ఈ సందర్భంగా స్వామి వారి శేష వస్త్రాలతో చిత్రపటంతో సీపీని సీఐ రాజేశ్వర్‌రావు, ఎస్సై భవానీ సేన్ చేతుల మీదుగా అర్చకులు సన్మానించారు.



సీపీని సన్మానిస్తున్న సీఐ, ఎస్సై

కాంగ్రెస్ నేతల పరామర్శ

కాటారం, మార్చి 26: మండలంలోని గంగపురి సమీపంలో రెండు రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాద బాధితులు, వివిధ గ్రామాల్లో పలు కారణాలతో మృతి చెందిన వారి కుటుంబాలను రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, వాణిజ్యశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సోదరుడు, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు మంగళవారం పరామర్శించారు. కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి భూపాలపల్లిలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రోడ్డు ప్రమాద బాధితులు గజ్జల సమ్మయ్య, రజిత, నిహాల్‌ను శ్రీనుబాబు పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్య సేవలందించి త్వరగా కోలుకునేలా చూడాలని వైద్యులను కోరారు. గారెపల్లి, బయ్యారంలో ఇటీవల మృతి చెందిన తోట సమ్మయ్య, గంట సమత, రాంబాయి కుటుంబాలను పరామర్శించి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ పంతకాని సమ్మయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి విలాస్‌రావు, మండల అధ్యక్షుడు చీమల సందీప్, మహిళా అధ్యక్షురాలు జాడి మహేశ్వరి, నాయకులు అశోక్, సత్యం, రవికుమార్, కిరణ్, రాజబాపు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందులతో మత సామరస్యం

రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి సీతక్క



ఇఫ్తార్ విందులో మంత్రి సీతక్క

ఏటూరునాగారం, మార్చి 26 : ఇఫ్తార్ విందులతో మత సామరస్యం దోహదపడుతుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క అన్నారు. మండల కేంద్రంలోని జామ మసీదులో మంగళవారం సాయంత్రం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు మహబూబాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్‌తో మంత్రి సీతక్క హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రంజాన్ మాసంలో ఆచరించే ప్రార్థనలు, ఉపవాసాలు, క్రమశిక్షణను, ఆధ్యాత్మికతను పెంపొందిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇర్సవడ్ల వెంకన్న, పార్టీ మండల అధ్యక్షుడు చిటమట రఘు, పార్టీ మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎమ్డీ. అయ్యూబ్ ఖాన్, యూత్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వసంత శ్రీనివాస్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల చిన్న ఎల్లయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు ఎమ్డీ. ఖలీల్ ఖాన్, నాయకుడు ఎమ్. గౌస్ తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర వ్యవసాయంపై అవగాహన

కాటారం, మార్చి 26: కాటారం రైతు వేదికలో మంగళవారం వ్యవసాయ శాఖ ద్వారా నిర్వహిస్తున్న రైతునేస్తం కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం చేశారు. ఇందులో భాగంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వ్యవసాయ శాస్త్రవేత్తలు మండలంలోని పలు గ్రామాలకు చెందిన రైతులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయానికి చెందిన అగ్రానమి శాస్త్రవేత్త ఎం. గోవర్ధన్, ఎంటమాలజీ శాస్త్రవేత్త ఎం. రాంగోపాల్‌వర్మ సమగ్ర వ్యవసాయ విధానం, ఆధునిక సాంకేతిక వినియోగంలో భాగంగా డ్రోన్లతో వ్యవసాయంపై అవగాహన కల్పించారు. పలువురు రైతులు తమ సందేహాలను శాస్త్రవేత్తలను అడిగి నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పలు మండలాల ఏవోలు, ఏఈవోలు, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

ఎరగడి మంటల నియంత్రణ చర్యలు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

కాటారం, మార్చి 26: మండలంలోని అటవీ ప్రాంతంలో ఎరగడి మంటలతో అడవులు కాలుతుండటంతో ఫారెస్టు అధికారులు నియంత్రణ చర్యలు చేపడుతున్నారు. ప్రతాప గిరి, నస్తూరుపల్లి సమీపంలోని అడవిలో ఎరగడి మంటలు వ్యాపించడంపై ఇటీవల 'ఆంధ్రజ్యోతి'లో కథనం ప్రచురితం కావడంతో అటవీ శాఖ అధికారులు స్పందించి నియంత్రణకు చర్యలు చేపట్టారు. ఎఫ్ఎస్‌వో అంజయ్య, ఎఫ్‌బీవోలు మొయినొద్దీన్, అశోక్ తమ సిబ్బంది, కూలీలతో ఫైర్ బ్లోయర్స్ ద్వారా మంటలను ఆర్పేలా చర్యలు చేపట్టారు. ఎరగడి మంటలు వ్యాపించకుండా ఫైర్ లైన్స్ ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.

నాగులమ్మ జాతర ప్రారంభం



ప్రత్యేక ఆదివాసి పూజలు చేస్తున్న పూజారులు, వడ్డెలు

మంగపేట, మార్చి 26: మండలంలోని వాగొడ్డుగూడెం గ్రామ పంచాయతీ పరిధి ఆదివాసీ గ్రామం లక్ష్మీనర్సాపురంలో శ్రీ నాగులమ్మ మినీ జాతర (సుంకు పండుగ) మంగళవారం ప్రారంభమైంది. పూజారులు, వడ్డెలు మండె మెలుగు కార్యక్రమంతో తొలిపూజ నిర్వహించారు. ఉదయమే పాలాయిగూడెం సమీపంలో ఉన్న గోదావరి నదిలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మహిళలు బిందెలతో గోదావరి జలాలను ఊరేగింపుగా తీసుకొచ్చి వన దేవతల అడారాలను, గంటలను, మువ్వలను, అకుం కొమ్ములను, గజ్జెలను శుద్ధి చేశారు. అమ్మవారి గద్దెలను పుట్టమట్టితో అలికి పసుపు(బండారీ), కుంకుమలతో అలంకరించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలోని సమ్మక్క. సారలమ్మ, పగిడిద్దరాజు, ఘండికామరాజు, ఎర్రమ్మ, కంఖనాగుల గద్దెల వద్ద పూజారులు, వడ్డెలు ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం గండోర్రెగుట్ట నుంచి కంకవనానికి ప్రత్యేక పూజలు చేసి ఊరేగింపుగా తీసుకొచ్చి గుడికి చేర్చారు. నాగులమ్మ గద్దెలతో పాటు వనదేవతల గద్దెల వద్ద ఆదివాసీ సంప్రదాయం ప్రకారం అధిరోహించారు. తొలిరోజు జాతరకు సుమారు రెండు వేల మంది హాజరయ్యారు. నాగులమ్మ, వనదేవతలకు మొక్కులు చెల్లించుకున్నారు. ప్రధాన పూజారి, ఆలయ మేనేజింగ్ ట్రస్టీ బాడిశ రామకృష్ణస్వామిజీ, పూజారులు, వడ్డెలు బాడిశ నాగరమేష్, మడకం లక్ష్మయ్య, సోడి సత్యం, మూగబోయిన శివ, కుర్సం పుల్లయ్య, ఈసం సమ్మక్క, కోర్స శ్రీకాంత్, చౌలం భవాని, కట్టం సమ్మక్క, తుర్సా చిన్నబ్బాయి, సోడి శ్రీను, ఇర్ప రామకృష్ణ, కొమరం ధనలక్ష్మి, కొమరం పాపారావు, ఆదివాసి కులపెద్దలు కుర్సం విష్ణుమూర్తి, మడకం రాజేశ్వర్‌రావు, కోర్స ముసలయ్య, కారం సాంబయ్య, మడకం రమేష్, కుర్సం నరేష్, తదితరులు పాల్గొన్నారు.

గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్ దాడులు


ములుగు/మేడారం, మార్చి 26: జిల్లాలోని గోవిందరావుపేట మండలం రాంనగర్, పాపయ్యపల్లి, బాలాజీనగర్, తాడ్వాయి మండలం నార్లాపూర్‌లో ఉన్న గుడుంబా తయారీ కేంద్రాలపై మంగళవారం ఎక్సైజ్ అధికారులు దాడులు జరిపినట్లు స్టేట్ టాస్క్‌ఫోర్స్ సూపరింటెండెంట్ కె.ప్రదీప్‌రావు తెలిపారు. 45లీటర్ల గుడుంబా, 120కిలోల బెల్లం, 500గ్రామాల డ్రై ఈస్ట్‌ను స్వాధీనపర్చుకోవడంతోపాటు రెండువేల లీటర్ల పులియబెట్టిన బెల్లం పానకాన్ని ధ్వంసం చేసినట్లు తెలిపారు. అక్రమంగా గుడుంబా తయారుచేస్తున్న ఏడుగురు వ్యక్తులపై కేసు నమోదు చేశామన్నారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ శాఖ ములుగు సీఐ ఎం.సుధీకర్‌కుమార్, డీటీఆర్ సీఐ ఎస్.రాజనమ్మయ్య, ఎస్‌టీఎఫ్ సీఐ భిక్షారెడ్డి, ములుగు ఎస్సై లింగయ్య, ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్సై రజిత, ఎస్‌టీఎఫ్ ఎస్సై బాలరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎక్సైజ్ అధికారులకు యువకుల వినతి

మేడారం : తాడ్వాయి మండలంలోని మేడారం, కొత్తూరు మద్యం దుకాణాలపై చర్యలు తీసుకోవాలని నార్లాపూర్ యువజన సంఘం యువకులు, గిరిజనులు ఎక్సైజ్ సూపరింటెండెంట్ కె.ప్రదీప్‌రావును కోరారు. గుడుంబా స్థావరాలపై దాడులు చేయడానికి వచ్చిన అధికారులను యువకులు కలిశారు. ప్రభుత్వ మద్యం దుకాణాల్లో రిటైల్, హోల్‌సేల్ అమ్మకాలు జరుగుతున్నాయని హోల్‌సేల్ పేరుతో రెగ్యులర్ బ్రాండ్‌లను కల్తీ చేసి క్వార్టర్ బాటల్‌పై రూ. 50 అధిక ధరతో అమ్ముతున్నారని అన్నారు. రిటైల్ పేరుతో నాన్ రెగ్యులర్ బ్రాండ్‌లను అమ్ముతున్నారని తెలిపారు. పెళ్లిళ్ల, ఇతర వేడుకల సమయంలో మద్యం దుకాణాలను మూసివేసి బెల్ట్ దందాను ప్రోత్సహిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో రమేష్, కిరణ్, రాకేష్, నవీణ్, రాము, శ్రీను, సంతు, అనీల్, మోహన్, చందులాల్, కోటీ, అరుణ్, ప్రణయ్ పాల్గొన్నారు.

ఇసుక రవాణాను నిలిపివేయాలని రైతుల నిరసన

మంగపేట, మార్చి 26: మండలంలోని బోరునర్సాపురం, జబ్బోనిగూడెం గ్రామాల మధ్య గౌరారం వాగు నుంచి ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని కోరుతూ మండలంలోని బోరునర్సాపురం రైతులు మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసనకు దిగారు. అనంతరం నాయబ్ తహసీల్దార్ మల్లేశ్వర్‌రావుకు వినతి పత్రాన్ని అందజేశారు. బోరునర్సాపురం గ్రామానికి చెందిన రైతుల పొలాల్లో ఇసుక మేటలు వేశాయని టీఎస్‌ఎండీసీ అధికారులకు ఓ కాంట్రాక్టర్ దరఖాస్తులు చేయించాడని తెలిపారు. కొందరు రైతులతో ఇసుకను తీసుకొనేందుకు కొందరు రైతులతో అగ్రిమెంట్ చేసుకున్నారని పేర్కొన్నారు. ఇదేక్రమంలో అగ్రిమెంట్ చేసుకున్న రైతుల పొలాల్లో మాత్రం ఖరీఫ్, రబీ రెండు పంటలు పండించుకుంటున్నారన్నారు. ఆ రైతులు రైతుబంధు పథకాన్ని కూడా పొందుతున్నారని వివరించారు. ప్రస్తుతం ఈ రైతులు అగ్రిమెంట్ చేసిన భూముల్లో పంటలు ఉన్నాయన్నారు. టీఎస్‌ఎండీసీ ద్వారా అగ్రిమెంట్ చేసిన పొలాల్లోనే సంబంధిత కాంట్రాక్టర్ ఇసుక తీసుకొనేందుకు గ్రామస్థులకు, రైతులకు అభ్యంతరం లేదని స్పష్టం చేశారు. గానీ ఈ పొలాలను సాకుగా చూపి కాంట్రాక్టర్ గౌరారం వాగులో ఇసుక తీయటం వల్ల బోర్లు ఎండిపోయి నీటి ఎద్దడి ఏర్పడుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎ.ప్రవీణ్‌కుమార్, ఎన్. వెంకటేశ్‌రెడ్డి, ఎం.భాస్కర్, కె.నర్సింహరావు, ఎం.మోహన్, కె. లక్ష్మీనారాయణ, ఎన్.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



WANTED
★ SHADOWFAX TECHNOLOGIES PVT LTD, కొరియర్ సంస్థలో పని చేయుటకు డెలివరీ బాయ్స్ కావలెను. ఆకర్షణీయ వేతనం ఇవ్వబడును. సంప్ర॥ 9542212513, 9550555491
AJW-3082

WANTED
★ HNK, లగ్గీ ఎంటర్‌ప్రైజెస్ వెయ్యి స్తంభాల గుడి ప్రక్కన Air Coolers & ఫర్నీచర్ షాపులో పని చేయడానికి సేల్స్ గర్ల్స్ & బాయ్స్, సూపర్‌వైజర్, హెల్పర్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సంప్ర॥ 9347881523, 0870-2454889
AJW-159732

సెక్యూరిటీ గార్డ్స్ వెంటనే కావలెను
★ WGL, HNK నందు గల Show Rooms, Hospitals నందు సెక్యూరిటీ గార్డ్స్ వెంటనే కావలెను. మరియు మా ఆఫీస్ నందు ఆఫీస్ అసిస్టెంట్ వెంటనే కావలెను. జీతం : 10,000/- to 15,000/-. సం.ప్ర॥ 6309922608.
AJW-0367

WANTED
★ హాస్పిటల్‌లో పని చేయుటకు రిసెప్షనిస్ట్ మరియు సిస్టమ్ ఆపరేటర్స్ కావలెను. బీబీస్ లైఫ్ హాస్పిటల్, కాకాజీ కాలనీ, హన్మకొండ. Timings : 9am to 8pm Cont : 9989510003
AJW-188005

సెక్యూరిటీ గార్డ్స్, సూపర్‌వైజర్స్ కావలెను
★ హన్మకొండ, వరంగల్ లోకల్‌లో పని చేయుటకు సెక్యూరిటీగార్డ్స్, సూపర్‌వైజర్స్ అర్జెంటుగా కావలెను. జీతం : 12,000 – 14,000. 8గం॥, 12గం॥ కలవు. సెల్ : 8309693457
AJW-188008

WANTED
★ హన్మకొండ, వరంగల్ లోకల్‌లో పని చేయుటకు టెలికాలర్స్, రిసెప్షనిస్ట్, సిస్టమ్ ఆపరేటింగ్ అర్జెంటుగా కావలెను. జీతం : 8,000 – 10,000. సెల్ : 8688072125
AJW-188009

JOBS @ WARANGAL
★ Wanted Admission Coordinators, Receptionist, Telecallers, Dist. Education Consultants, MNC Jobs. Contact : 9666406587, 6302780918
AJW-159739

పద్మశాలి మ్యారేజ్ బ్యూరో
★ దేశ విదేశి సంబంధాలు డాక్టర్లు, ఇంజనీర్లు, ప్రభుత్వ, ప్రైవేటు మొదటి/రెండవ సంబంధాలకు సంప్రదించండి L.N. స్వామి, A1 మటన్ షాపు పైన కుమార్‌పల్లి, హన్మకొండ. సెల్ : 9849446791
AJW-177828

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

PLOTS FOR SALE
★ GWMC & KUDA అప్రూవ్డ్ లేఅవుట్ చింతగట్టు హన్మకొండలో అన్ని అభివృద్ధి పనులతో అమ్మబడును. కేవలం 15,000/-లకు గజం మాత్రమే. సంప్ర॥ 9849992488
AJW-5861

HOUSE FOR SALE
★ ఉర్సు గుట్ట నుండి కాజీపేట్ వెళ్ళు 150 ఫీట్ల రోడ్ ప్రక్కన భట్టుపల్లి SR Prime School కు ఎదురుగా గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్న 2 BHK Independent Houses అమ్మకానికి కలవు. సంప్ర॥ 7660008666, 8309035091
AJW-27467

FLATS FOR SALE
★ KUDA కాలనీ 100 ఫీట్ల రోడ్‌కి SPR School కు దగ్గరలో Stilt Plus 5 ఫ్లోర్స్ అపార్ట్‌మెంట్‌లో గృహ ప్రవేశానికి సిద్ధంగా ఉన్న 2 BHK Luxury Flats అమ్మకానికి కలవు. సంప్ర॥ 7660008666, 8309035091
AJW-27483

HOUSE FOR SALE
★ ములుగు రోడ్ కాకతీయ కెనాల్ బ్రిడ్జ్ ములుగుపాటి టెంపెల్‌కి దగ్గరలో G+1 తో గల గృహ ప్రవేశానికి సిద్ధంగా ఉన్న Independent House అమ్మకానికి కలదు. సెల్ : 7660008666, 8309035091
AJW-27485

TO-LET
★ గోపాలపూర్ రోడ్, మాధవనగర్ కాలని, రోడ్ నెం.3 Ground Floor లో 2 BHK + Dining with Cubboords తో గలది కిరాయికి ఇవ్వబడును. సం.ప్ర॥ 9866514555, 9110372552
AJW-188006

శ్రీశైలి బ్యూటీపార్లర్
★ హన్మకొండలోని శ్రీశైలి బ్యూటీపార్లర్‌లో ST మహిళలు & అన్ని వర్గాల మహిళలకు ఉచిత బ్యూటీషియన్ శిక్షణ ఇవ్వబడును. మొదటి 60 మంది మాత్రమే. సంప్ర॥ 9989060668
AJW-159733

TUITIONS
★ EAMCET Short Term Coaching, Tuitions for Diploma, B.Tech Students. Cont : KALESHWARI INSTITUTE OF MATHS & SCIENCE, near MGM Hospital, Warangal. Cell : 9032857572, 8186050481
AJW-159736

ప్రకటనల కొరకు సంప్రదించండి
హన్మకొండ
9985400013
8978510273
వరంగల్
9985406150
9985408173
జనగామ
9866431354
మహబూబాబాద్
9985418040
తొర్రూర్
9985418040
నర్సంపేట
9985418040
భూపాలపల్లి
9985401232
పరకాల
9985401232